క్లుప్తంగా

జంగాను కలిసిన కడియం శ్రీహరి, కావ్య



మడికొండ: తెలంగాణ స్టేట్ సీడ్స్, డీయిల్ గ్రోమోర్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డిని టేకులగూడెంలోని ఆయన స్వగృహంలో స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. కడియం కావ్యను గెలుపునకు సహకరించాలని జంగాను కోరారు. కార్యక్రమంలో నాయకులు కాజీపేట మండల అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ తొట్ల రాజుయాదవ్, కొప్పుల నవీన్ యాదవ్, విజయ్‌కుమార్, సదానందం, బైరి లింగమూర్తి, కుర్లమోహన్, పల్లపు అర్జున్, శ్రీకాంత్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

రేపు రుమటాలజీ వైద్య శిబిరం

హన్మకొండ చౌరస్తా: ఈనెల 23వ తేదీన హనుమకొండ కాకాజీకాలనీలోని శ్రీఏషియన్ రుమటాలజీ సెంటర్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకుడు మధుకర్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. సీనియర్ రుమటాలజిస్ట్ డాక్టర్ సునీల్ ఆధ్వర్యంలో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు నిర్వహించనున్న వైద్య శిబిరంలో రూ.2వేల విలువైన ఎముకల పటుత్వ నిర్ధారణ పరీక్షలను ఉచితంగా చేయనున్నట్లు పేర్కొన్నారు. మోకాళ్లు, కీళ్లు, నడుము, మెడ తదితర నొప్పులతో బాధపడేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉచిత వైద్య పరీక్షల కోసం 78935 88057 నంబర్‌కు ఫోన్‌చేసి పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా తిలక్



కాజీపేట: బీజేపీ ఓబీసీ మోర్చా హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడిగా కాజీపేట 62వ డివిజన్ సోమిడికి చెందిన పెసరు తిలక్‌ను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి పూర్ణాచారి ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ఆయనకు నియామక పత్రాన్ని కాజీపేటలో ఆదివారం అందజేశారు.

గంగపుత్ర సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాస్




కాజీపేట: నగర గంగపుత్ర (బెస్త) సంఘం నూతన కార్యవర్గాన్ని సభ్యులు కాజీపేటలో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పాక శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా దామెర వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శిగా వెంపటి సురేష్, కార్యదర్శిగా పాక భాస్కర్, కోశాధికారిగా జి.రవీందర్, సలహాదారులుగా ఎం.చందర్‌రావు, గోపు సంజీవ్‌తో పాటు ఆరుగురు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

'శరపంజరం'ను ఆదరించండి



కాజీపేట: శరపంజరం సినిమాను ప్రేక్షకులు ఆదరించి యూనిట్ సభ్యుల కృషిని ప్రోత్సహించాలని నిర్మాత, సంగీత దర్శకుడు మల్లిక్ ఎంవీకే కోరారు. కాజీపేట పట్టణంలోని భవాని థియేటర్‌లో కుటుంబ సభ్యులతో కలిసి చిత్రాన్ని ఆదివారం తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక నటీనటులతో ప్రత్యేక కథ అంశంతో నిర్మించిన సినిమాను ప్రేక్షకులు విధిగా చూసి ఆశీర్వదించాలని వేడుకున్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



కాశిబుగ్గ: కాశిబుగ్గకు చెందిన ఆడెపు రమ (55) గుండెపోటుతో శనివారం మృతి చెందారు. ఈమేరకు బాధిత కుటుంబ సభ్యులను ఆజంజాహి మిల్లు మాడిఫైడ్ వలంటరీ -2002 వర్కర్స్ అసోసియేషన్ నాయకులు ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆజంజాహి మిల్లు స్థలంలోనే కార్మికులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరుతూ ఈనెల 14న ఖిలా వరంగల్ వాకింగ్ గ్రౌండ్‌లో జరిగిన సభలో ఆమె పాల్గొన్నారని గుర్తుచేశారు. తన ఆకాంక్ష తీరకుండా రమ మృతి చెందడం బాధాకరమని వాపోయారు. పరామర్శించిన వారిలో అసోసియేషన్ నాయకులు గుత్తికొండ రవి, ఇనుముల శ్రీనివాస్, ఉప్పు సమ్మయ్య తదితరులు ఉన్నారు.

ఉగ్గబట్టుకుంటున్నారు..

- బల్దియాలో బహిరంగ విసర్జన
- అధ్వానంగా మరుగుదొడ్లు
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న పౌరులు
- దృష్టి సారించని ఉన్నతాధికారులు



కరువైన మరుగుదొడ్లు

వరంగల్ అర్బన్: పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్లుంది గ్రేటర్ వరంగల్ పరిస్థితి. పౌరులు, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది రాకపోకలతో బల్దియా ప్రధాన కార్యాలయం నిత్యం రద్దీగా ఉంటోంది. ప్రధాన విభాగాల అధికారులకు మరుగుదొడ్లు అనుబంధంగా ఉంటాయి. మిగిలిన వారి పరిస్థితి గురించి వారు ఆలోచించండం లేదు.

ఆరుబయటే విసర్జన

ఆరుబయటే మలమూత్ర విసర్జన చేయడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని అధికారులు, ప్రజాప్రతినిధులు నీతులు చెబుతుంటారు. అనేక కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పిస్తుంటారు. అయితే ప్రజలకు హితోబోధ చేస్తున్న అధికారుల ప్రధాన కార్యాలయం ఆవరణలో ఇది అమలు కావడం లేదు. ప్రజలు పనినిమిత్తం గ్రేటర్ వరంగల్‌కు వస్తే తర్వాత ఒకటి రెండు (మూత్రం, మలం) వస్తే అంతే సంగతులు. ఎవరికి చెప్పుకోలేక ఏం చేయాలో తెలియక ఉగ్గబట్టుకొని వారిలో వారే అవస్థలు పడాల్సిన దుస్థితి బల్దియాలో నెలకొంది.

బల్దియా ప్రధాన కార్యాలయంలోని మహిళా ఉద్యోగులు, సిబ్బంది, పౌరులకు మరుగుదొడ్లు కరువయ్యాయి. గతంలో ఉన్న మరుగుదొడ్లను ఆరేళ్ల క్రితం కూల్చివేశారు. ఆ తర్వాత మళ్లీ నిర్మించలేదు. మహిళల కోసం షీ టాయిలెట్ నిర్మించి, నిర్వహణ మరిచారు. దాంతో షీ టాయిలెట్‌కు కాస్త తాళం పడింది. కార్యాలయం సిబ్బంది, వివిధ పనుల నిమిత్తం వచ్చే పౌరులు ఏం కొంచెం మరుగు కనిపించినా వెంటనే మూత్ర విసర్జన చేసేస్తున్నారు. మరుగుదొడ్డికి ఎంజీఎంకు సమీపంలోని పబ్లిక్ టాయిలెట్లను ఆశ్రయిస్తూ తీవ్ర అవస్థలు పడుతున్నారు. గ్రౌండ్ ఫ్లోర్‌లోని కౌన్సిల్ హాల్ సమీపంలో, మొదటి, రెండో అంతస్తుల్లో ఉన్న మరుగుదొడ్లు అధ్వానంగా ఉన్నాయి. దుర్వాసనతో పగిలిన పరికరాలు, గొళ్లాలు లేని తలుపులు దర్శనమిస్తున్నారు. కేవలం కార్యాలయం సిబ్బంది మాత్రమే ఉపయోగించుకుంటున్నారు. బల్దియా పాలకవర్గం, ఉన్నతాధికారులు దృష్టి సారించి ప్రజా మరుగుదొడ్లు నిర్మించాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.



అస్తవ్యస్తంగా ఉన్న మరుగుదొడ్లు



తలుపు లేని మరుగుదొడ్డి

ఓటుహక్కును వినియోగించుకోవాలి



కార్యక్రమంలో ఎన్నికల నోడల్ అధికారి, అసోసియేషన్ బాధ్యులు, తదితరులు

విద్యారణ్యపురి: ప్రజాస్వామ్య పరిరక్షణకు పార్లమెంటు ఎన్నికల్లో ఓటర్లందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సైకిల్ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. ఈమేరకు హనుమకొండలోని పబ్లిక్ గార్డెన్‌లో ఆదివారం ప్లకార్డులు ప్రదర్శించి అవగాహన కల్పించారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జంగా గోపాల్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఎన్నికల నోడల్ అధికారి శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ ఓటుహక్కును వృథాచేయరాదని, మంచి నాయకుడిని ఎన్నుకునేందుకు ఉపయోగించాలని సూచించారు. జంగా గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా తమ అమూల్యమైన ఓటు హక్కును ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సైకిల్ వాకర్స్ అసోసియేషన్ కార్యదర్శి అనంత్, కోశాధికారి రమేష్, బాధ్యులు రాంబాబు, భిక్షపతి, రాములు, ప్రసాద్, రాజు, రవి, సత్యనారాయణ, సురేందర్, రాజమౌళి, రాపర్తి లక్ష్మయ్య, నర్సయ్య, శేఖర్, వేణు, శంకర్, పబ్లిక్ గార్డెన్ అసోసియేషన్ ప్రతినిధులు గాంధీ, శ్రీనివాస్‌రెడ్డి, చంద్రమౌళి, హరీష్, వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టోక్రాట్ మీడియా వెబ్‌సైట్ ప్రారంభం



వరంగల్: వరంగల్‌కు చెందిన నాగార్జునకు చెందిన గ్రాఫిక్స్ మేకింగ్ ఆర్టోక్రాట్ మీడియా వెబ్‌సైట్‌ను రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదివారం హైదరాబాద్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పూర్తిగా డిజిటల్ సర్వీసెస్ మయం అవుతుందని అన్నారు. ఆర్టోక్రాట్ మీడియా సర్వీసెస్(లోగో, బ్రాండింగ్, వెబ్ డెవలప్‌మెంట్, సోషల్ మీడియా డిజిటల్, మీడియా మార్కెటింగ్, యాడ్ ఫిల్మ్స్, ఫొటోగ్రఫీ)ను ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు. అంబికా దర్బార్ అగర్‌బత్తి కంపెనీకి 12ఏళ్లుగా డిజైన్ సర్వీసెస్ అందించిన ఘనత ఈ కంపెనీదన్నారు.

సందేహాలను నివృత్తి చేసుకోవాలి



ఖిలా వరంగల్: బ్యాంకాక్, పట్టాయా (థాయిలాండ్) యాత్రకు వెళ్లే సభ్యులు ఏవైనా సందేహాలుంటే తక్షణమే నివృత్తి చేసుకోవాలని అన్నపూర్ణ పరపతి సంఘం అధ్యక్షుడు బిట్ల సుధాకర్ అన్నారు. వరంగల్ ఏకశిలనగర్‌లోని అన్నపూర్ణ పరపతి సంఘ భవనంలో సంఘ ప్రధాన కార్యదర్శి బండి కోటేశ్వర్‌రావు అధ్యక్షతన యాత్రపై సభ్యులకు ఆదివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ విదేశీయాత్రకు వెళ్లే సభ్యులందరూ యాత్ర నిబంధనలు విధిగా పాటించాలని తెలిపారు. సమావేశంలో కార్యవర్గ ప్రతినిధులు వలుస రాజమల్లు, యెనబోతుల సాంబయ్య, మాచన శ్రీధర్, పెంచాల నర్సయ్య, అనుమాసు సారయ్య, ఈటూరు కొండల్ రావు, బైరబోయిన దామోదర్, వీరగంటి రఘువీర్, దామరకొండ వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'తూర్పు'లో లక్ష ఓట్ల సాధనే లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న రవికుమార్

దేశాయిపేట: లోక్‌సభ ఎన్నికల్లో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో లక్ష ఓట్లను సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ పిలుపునిచ్చారు. కన్వీనర్ పాట్టి శ్రీనివాస్‌గుప్తా ఆధ్వర్యంలో తూర్పు నియోజకవర్గంలో ఆదివారం జరిగిన జోనల్ ఇన్‌చార్జ్‌లు, డివిజన్ ఇన్‌చార్జ్, డివిజన్ అధ్యక్షులు, బూత్ అధ్యక్షుల సమావేశానికి ముఖ్య అతిథులుగా రవికుమార్, ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, కుసుమ సతీష్, రత్నం సతీష్‌షా మాట్లాడారు. అభ్యర్థి అరూరి రమేష్ గెలుపునకు ప్రతీ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని కోరారు. సమావేశంలో సముద్రాల పరమేశ్వర్, వన్నాల వెంకటరమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, ఎరుకుల రఘునరెడ్డి, కనుకుంట్ల రంజిత్, రత్నాకిశోర్, గడల కుమార్, మార్టిన్ లూథర్, వెంకట్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

భారతీయ జనతా పార్టీతోనే దేశాభివృద్ధి



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ప్రదీప్‌రావు, రవికుమార్

కాశిబుగ్గ: బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు అన్నారు. ఓసిటీలోని క్యాంపు కార్యాలయంలో ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ పోలెపాక పవన్‌కుమార్ మిత్ర బృందానికి చెందిన 50 మంది బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్, ఎర్రబెల్లి ప్రదీప్‌రావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో డాక్టర్ వన్నాల వెంకటరమణ, కనుకుంట్ల రంజిత్, కందిమల్ల మహేష్, భరత్‌వీర్, తమ్మిశెట్టి క్రాంతి, సత్తు సంతోష్, వెంకటేష్ ఉన్నారు.

బీజేపీలో చేరిక

వరంగల్ చౌరస్తా: వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకుడు కూచన క్రాంతికుమార్ తిరిగి బీజేపీ కండువా కప్పుకున్నారు. 26, 27వ డివిజన్లకు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు బీజేపీలో చేరారు. రెండు డివిజన్లలో వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో పలువురికి కండువాలు కప్పి పార్టీలోకి బీజేపీ వరంగల్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎర్రబెల్లి ప్రదీప్ రావు ఆధ్వర్యంలో ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు రత్నం కిషోర్, కనుకుంట్ల రంజిత్, వన్నాల వెంకటరమణ, కందిమల్ల మహేష్, వెంకటేష్, భరత్ వీర్, తదితరులు పాల్గొన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న నాయకులు

చిన్నారుల అంతరిక్ష నడక



వరంగల్ చౌరస్తా: వరంగల్ అబ్బనికుంటలోని ప్లాటినం జూబ్లీ హైస్కూల్‌లో ఆదివారం అంతరిక్ష నడక కార్యక్రమాన్ని నిర్వహించారు. 3ఏళ్ల నుంచి 8ఏళ్ల వయస్సు కలిగిన విద్యార్థులు కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ జగదీష్ ప్రారంభించారు. భూమికి దూరంగా ఉన్న అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో వ్యోమగాములు ఏ విధంగా అంతరిక్ష నడక చేస్తారో విద్యార్థులు ప్రత్యక్షంగా ప్రదర్శించారు. అంతరిక్షంలో సూర్యుడు, చంద్రుడు, గ్రహాల పట్ల విద్యార్థులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. ప్లానిటోరియం, సెల్ఫీ జోన్, స్పేస్ వాక్, మ్యూజిక్ అండ్ మూమెంట్ షో, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, క్విజ్, వివిధ రకాల నైపుణ్యాలను ప్రదర్శించారు.

గుడిబడిలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

కాశిబుగ్గ: వరంగల్ కాశిబుగ్గలోని నరేంద్రనగర్ (గుడిబడి) ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో 2001-02 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయులు దామోదర్, పురుషోత్తం, డాక్టర్ రవీందర్, డాక్టర్ మస్నా వెంకటేశ్వర్లు, రవికుమార్, నెహ్రూ, చంద్రశేఖర్, శ్రీనిధి, దుర్వాసులు, మల్లయ్య, కరుణను సన్మానించారు. అప్పటి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. పాఠశాలకు పూర్వ విద్యార్థుల తరఫున సీసీ కెమెరాలు, బీరువాలను బహూకరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సిరిమల్ల రాజేష్, తౌటం సత్యమూర్తి, గడ్డం వెంకటరమణ, మునికుంట్ల రామకృష్ణ, ఆకుల శశాంక్, సౌజన్య పాల్గొన్నారు.

పెరకవాడలో వీధికుక్కల స్వైర విహారం



ఖిలా వరంగల్: వరంగల్ 33వ డివిజన్ పెరకవాడలో వీధికుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. రోడ్లపై గుంపులుగా సంచరిస్తున్నాయి. దాంతో చేతిలో కర్రలేనిది ఇంటిలో నుంచి బయటికి వచ్చే పరిస్థితి లేదని స్థానికులు వాపోతున్నారు. వాహనదారులు, బాటసారులపై పగలు, రాత్రి అనే తేడా లేకుండా దాడులకు తెగబడుతున్నాయని చెబుతున్నారు. బల్దియా అధికారులు స్పందించి వీధికుక్కల బెడదను అరికట్టాలని బీజేపీ నేత ముత్తినేని శ్రీనివాస్ కోరారు.

ఖాళీ బిందెలతో రోడ్డెక్కిన ప్రజలు



నిరసన తెలుపుతున్న స్థానికులు

హన్మకొండ చౌరస్తా: రెండు నెలలుగా తాగునీటి సరఫరా సక్రమంగా చేయడం లేదంటూ, నీటి సమస్యపై మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు అనేక పర్యాయాలు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని 8వ డివిజన్ కార్పొరేటర్ బైరి లక్ష్మీకుమారి ఆవేదన వ్యక్తం చేశారు. డివిజన్ ప్రజలతో కలిసి బిందెలతో రోడ్డుపై ఆదివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజల సమక్షంలో మున్సిపల్ అధికారులకు ఫోన్ చేయగా 'ఈరోజు ఆదివారం మాకు సెలవు' అంటూ సమాధానం చెప్పారని అన్నారు. వేసవిలో నీటి కోసం ప్రజలు అవస్థలు పడుతుంటే అధికారులు మాత్రం సెలవులు తీసుకోవడం ఏంటని ప్రశ్నించారు. ప్రజలు చెల్లించే పన్నులతో జీతాలు తీసుకుంటూ, ప్రజల కోసం పని చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి శ్రావణ్‌కుమార్, స్థానికులు స్వరూపరాణి, మల్లికాంబ, సునీత, రజిత, శ్రీదేవి, శ్యామల, పుష్ప, హస్సేనీబీ, రాజ్‌కుమార్, విజయ్, మొగిళి, యుగేందర్, రాజు, మధుకర్, గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయండి



ప్రచార వాహనాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

హన్మకొండ చౌరస్తా: కాంగ్రెస్ వరంగల్ లోక్‌సభ అభ్యర్థి విజయమే లక్ష్యంగా సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేసి ప్రజలకు చేరువ కావాలని పార్టీ శ్రేణులకు హనుమకొండ డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. హనుమకొండలోని డీసీసీ భవన్‌లో వరంగల్ పార్లమెంట్ స్థాయి సోషల్ మీడియా సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి కావ్య మాట్లాడుతూ ఏఐసీసీ ప్రకటించిన 5న్యాయ సూత్రాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం జెండా ఊపి పార్టీ ప్రచార రథాలను ప్రారంభించారు. కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, డీసీసీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు స్వర్ణ, టీసీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాసరావు, ఈవీ శ్రీనివాసరావు, టీపీసీసీ సోషల్ మీడియా కార్యదర్శి నవీన్, నేహాల్, దీపక్‌రెడ్డి పాల్గొన్నారు.

సీఎం సభను విజయవంతం చేయాలి

హన్మకొండ చౌరస్తా: ఈనెల 24వ తేదీన సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొనబోయే జనజాతర సభను కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు విజయవంతం చేయాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి కోరారు. జిల్లా పార్టీ కార్యాలయంలో పశ్చిమ నియోజకవర్గ కార్యకర్తల సమావేశం ఆదివారం జరిగింది. కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్, విజయశ్రీరజాలీ, నాయకులు రవళి, ప్రభాకర్‌రెడ్డి, అజీజ్‌ఖాన్, డాక్టర్ అనిల్, సరళ, విక్రమ్ పాల్గొన్నారు.

'ప్రజలందరి చూపు.. బీజేపీ వైపు'



హసన్‌పర్తి: పార్టీలోకి ఆహ్వానిస్తున్న రమేష్

హసన్‌పర్తి: మరోసారి ప్రధానిగా మోదీకి పట్టం కట్టడానికి ప్రజలు ఎదురు చూస్తున్నారని బీజేపీ వరంగల్ లోక్‌సభ అభ్యర్థి అరూరి రమేష్ అన్నారు. హసన్‌పర్తి మండలం పెంబర్తి ఎంపీటీసీ సభ్యురాలు కొయ్యడ దీపిక, వార్డు సభ్యుడు బలగం రవీందర్ గౌడ్‌తోపాటు పెద్దసంఖ్యలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఆదివారం బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు ధర్మారావు, కొండేటి శ్రీధర్, బీజేపీ పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ తాళ్లపల్లి కుమారస్వామి, కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, పీఏసీఎస్ చైర్మన్ జక్కు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలోకి 14వ డివిజన్ నాయకులు

వరంగల్: ఏనుమాముల 14వ డివిజన్‌లోని బాలాజీనగర్, సుందరయ్యనగర్, లక్ష్మీగణపతి కాలనీ, ప్రతాపరుద్ర కాలనీల నుంచి పలు పార్టీలకు చెందిన నాయకులు ఆదివారం బీజేపీలో చేరారు. పత్రి సుభాష్ ఆధ్వర్యంలో పార్టీలో చేరగా వారికి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్, నాయకుడు మార్తినేని ధర్మారావు కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో 14వ డివిజన్ అధ్యక్షుడు కొత్తకొండరాజు, ముడుసు నరసింహ, పత్రి యాకస్వామి, తదితరులు పాల్గొన్నారు.

కంటికి రెప్పలా కాపాడుకుంటా..



కాజీపేట అర్బన్: మాట్లాడుతున్న వినయ్‌భాస్కర్

కాజీపేట అర్బన్: పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ తెలిపారు. 31వ డివిజన్ న్యూశాయంపేటలోని పద్మశాలి భవన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, కోడం సంపత్, జానకీరాములు, సదానందం, వెంకటేష్, గంధ్రకోట రాకేష్, ఫాతిమాచారి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ 46వ డివిజన్ కమిటీ ఎన్నిక

మడికొండ: బీజేపీ 46వ డివిజన్ మడికొండ బూత్ కమిటీని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ హనుమకొండ అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ ఆదివారం ఎంపిక చేశారు. అధ్యక్షుడిగా తూర్పాటి అబ్బ సాయిలు, ఉపాధ్యక్షుడిగా గంగారపు వీరేష్, ప్రధాన కార్యదర్శిగా నర్మెట భిక్షపతి, అధికార ప్రతినిధిగా గడ్డం అయిలయ్య, సంయుక్త కార్యదర్శిగా గోపనబోయిన రాజు, పార్టీ ముఖ్య సలహాదారులుగా కాశేశ్వరపు రాజేందర్, పైడిపాల రవీందర్, బూత్ కన్వీనర్లుగా గాండ్ల భిక్షపతి, రాసమల్ల వెంకటస్వామి, బుర్ర రమేష్, పసుల కార్తీక్, మిర్యాల రమేష్, బరిగల కృష్ణమూర్తి, నర్ర రమేష్, వస్కుల దేవేందర్‌ను ఎంపిక చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

పైపులైన్ లీకేజీలను వెంటనే అరికట్టాలి



లీకేజీల వద్ద నిరసన తెలుపుతున్న నాయకులు

కాజీపేట: కాజీపేట మండలం సోమిడి కాలనీలో తాగునీటి పైపులైన్ల లీకేజీలకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని సహకారం సంఘం డైరెక్టర్ కాయిత రాజ్‌కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. కాలనీలో ఉన్న పలు పైపులైన్ లీకేజీలను బీజేపీ కార్యకర్తలతో కలిసి ఆదివారం సందర్శించి నిరసన తెలిపారు. ఇంజనీరింగ్ అధికారుల పట్టింపు లేని తనం వల్ల ఎగువ ప్రాంతాలకు తాగునీరు అందడం లేదని కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో మేకల శ్రావణ్ కుమార్ యాదవ్, కుమ్మరి లక్ష్మణ్, కాయిత తరుణ్, జ్ఞానేశ్వర్, రవి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ ప్రధాని కావడం ఖాయం

శాయంపేట : కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బీఆర్ఎస్ పార్టీ మండల సోషల్ మీడియా కన్వీనర్ మామిడి అశోక్, పత్తిపాక గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఒంటేరు వనమ్మవీరస్వామి, మాజీ ఉపసర్పంచ్ అజ్మీరా జోయి, వాంకుడోతు సుధీర్, బాబు, చంద్రమౌళి, బాబుసింగ్, చరణ్, తిరుపతి, మొగిలి, చేరాలు, కిషన్, శంకర్, చిన్నరాజు, భాస్కర్, రాజేందర్, సమ్మక్క, యశోద, కొమురక్క, మంజుల, శంకర్, రాజు, రాజుకుమార్‌తో పాటు మరో 50మంది ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు సత్యనారాయణరావు కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందగా కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పాలా కాపాడుకుంటామని అన్నారు.